ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి







# ఫార్మసీలు దేవుడెరుగు.. తాయిలాలకు పాల్పడుతున్న ఘనులు

- కెమికల్ ఫ్యాక్టరీ వివాదంలో ఇరు పార్టీలు
- ఫ్యాక్టరీ నిర్మాణం దేవుడు ఎరుగు..?
- ప్రజా ప్రజాభిప్రాయం పక్కన పెట్టి
- సంకలు గుద్దుకుంటున్న స్థానికులు
- పలువురు ప్రజావాణిలో వినతులు


భిక్కనూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)

ఫ్యాక్టరీ వివాదం నూతన ఫ్యాక్టరీ నెలకొల్పడం దేవుడెరుగు ఈమధ్య ధిక్కనూరు మండల కేంద్రంలో ఉత్కంఠ మొదలైంది ముఖ్యంగా ఫ్యాక్టరీ యాజమాన్యాల తొత్తులకు అలవాటు పడిన కొందరు ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చే థయినాలకు వత్తాసు పలుకుతున్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఇలా అయితే ప్రజాభిప్రాయం పక్కతవేనా..? ప్రజల కోసం ప్రజల చేత ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తామని బహిరంగ సభలో ప్రజల సాక్షిగా మాట్లాడిన మాటలు ఉట్టిమాటలేనా? తదుపరి మాట నిలబెట్టుకునే విధానం ఎక్కడ, అంతేగాక నిమ్మకు నీరెత్తినట్టు ఈ భిక్కనూర్ మండలాన్ని మరొక ఇండస్ట్రియల్ ఏరియాగా మారుస్తామని ఆలోచిస్తున్న యాజమాన్యాలకు తగిన బుద్ధి చెప్పాల్సింది పోయి తాఈలలకు అలవాటు పడి ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి ఎవరికి వారు యమునా తీరే అన్న రీతిలో ఒంటె దుప్పకుండా పోతున్న స్థానిక నాయకులు వర్గపోరుతో విభేదాలు ఒకరిపై ఒకరు మాటలు మాట్లాడుకుంటూ

- మిగతా 2లో..

# ఇరు వర్గాల పోరు రచ్చకెక్కినా..?

- -ఇరు పార్టీ నాయకుల మధ్య వాగ్వాదం
- -తీవ్రంగా ముదురుతున్న కోణం
- -ఇది అంతా ఆ కెమికల్ ఫ్యాక్టరీల కోసమేనా



బిక్కనూర్ జనవరి 12 (ప్రజాజ్యోతి)

మండల కేంద్రంలో ఈ మధ్య తారతమ్యం లేకుండా విపరీతమైన పార్టీ విభేదాల కారణంగా ఒకరిపై ఒకరు విడిచికుపడుతున్నారు. ఎందుకు కారణం ముఖ్యంగా ఆ కెమికల్ ఫ్యాక్టరీల కోసమేనా లేదా వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా ఉంటే ఎవరిది వారే చూసుకోవాలి. ప్రజల మీద రుద్దడం ఎంతవరకు సమంజసం. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం నూతనంగా నిర్ణయించబోయే

- మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్

కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలకు దిశా నిర్దేశం

2 లో



# ఫార్మసీలు దేవుడెరుగు తాయిలాలకు పాల్పడుతున్న ఘనులు

(మొదటిపేజీ తరువాయి)

ఏదో సాధించాము ఏదో చేస్తాము అన్నట్లుగా ప్రజలేమా దైవం ప్రజల కోసమే మేము ప్రజాభిప్రాయమే మేము దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం కృషి చేస్తున్నామని ప్రగల్బాల్ పలుకుతున్నారు తప్ప చేసేదేమీ లేదు. ఎందుకంటే వీళ్ళ మీద వాళ్లు వాళ్ల మీద వీళ్ళు పోగులు పోస్తున్నారు తప్ప యాజమాన్యాన్ని అడ్డుకుందాం శాంతియుతంగా ధర్నా చేద్దాం లేదా కోర్టుకెళ్లి స్టే తీసుకొచ్చి పనులను నిలుపుదల చేద్దాం అని ఆలోచన ఏ ఒక్కరికి కూడా లేదు ఎందుకో మరి అంత ఫ్యాక్టరీ యజమాన్యం మీద ఫ్యాక్టరీ పనుల మీద అమితమైన ప్రేమ, గొప్ప గొప్పగా మాట్లాడిన వారు ఈరోజు తప్పుదోవన ప్రజలను పట్టిస్తున్నారని సమాచారం ఇలా జరిగితే ప్రజాక్షేత్రంలో పట్టపగలు పట్టుకొని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఫార్మా కంపెనీలు, అదేవిధంగా ఇండస్ట్రియల్, రైస్ మిల్లు, కెమికల్ ఫ్యాక్టరీలు ఇలాంటివి చుట్టుపక్కల ఉండడం వలన ప్రజల ఆరోగ్య ధన ప్రాణ నష్టం జరుగుతుందని తెలిసి కూడా వారు మాత్రం ప్రజలలు ఏమైతే నాకేంటి ఎవరేం చేసుకుంటారో చేసుకోండి అనే రీతిలో ధీమాగా ఉన్న యాజమాన్యాలు వీరి పైన చట్టాలు వర్తించవా, వీరికి నియమ నిబంధనలు వర్తించవా ప్రజాభిప్రాయ సేకరణ ప్రజల ఆరోగ్యంపై వీరికి ఎందుకు అంత అసహ్యం ధనాజనేమా లాభం కోసమే ఈ ఉపేక్షణనా మానవత్వాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజంలో ప్రజల మానప్రాణాలను కాపాడే దిశగా యాజమాన్యాలు కూడా ఆలోచించాలని ఇలాంటివి, ఇలాంటివారిని స్థానికులు ప్రోత్సహించకుండా, తగిన బుద్ధి చెప్పే విధంగా ఐక్యతతో ముందుకెళ్లాలని మేధావి వర్గం భావిస్తోంది. అదేవిధంగా పొల్యూషన్ కు కారణమైన రాఘవ ఫార్మసీ కంపెనీ, విజయ ఫార్మసీ కంపెనీ, సలాక ఫ్యాక్టరీ, ఒకటో యూనిట్ ఎమ్మెస్సీ కంపెనీ మొదలైన ఫార్మసీ కంపెనీలు వాతావరణ కాలుష్యం, ప్రజలు అనారోగ్యాన్ని గురి కావడం, అలాగే ఎమ్మెస్ అండ్ కంపెనీ కొత్తగా ఏర్పడే ఫ్యూజన్ కంపెనీ ఇంకా రాబోయేటు వంటి కంపెనీలు ఏమైతున్నాయో వాటికి పరిమిషన్ ఇవ్వకుండా ఉన్న కంపెనీ



మూత వేసి ఒక స్వచ్ఛమైనటు వంటి వాతావరణంలో ఉండేటు వంటి భిక్కనూరు వాతావరణ కాలుష్యం నుంచి బిక్నూర్ గ్రామస్తులను కాపాడి చుట్టుముట్టున్న గ్రామాల ప్రజలు ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత పర్యావర్యా రక్షణ అధికారుల పైన ఉంది అని పెద్ద మల్లారెడ్డి అయ్యావారిపల్లి మల్లుపల్లి విస్సన్నపల్లి కంచర్ల కాచాపూరు అంతంపల్లి జంగంపల్లి బిక్కనూర్ రామేశ్వర్ పల్లి తిప్పాపూర్. బిక్కనూర్ మండలంలో ఉన్నటువంటి రైస్ మిల్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తపదార్థాలతో అందులో పని చేసేటటువంటి కార్మికులకు భద్రత లైఫ్ ఇన్సూరెన్స్ లేక పై కంపెనీలో కూడా భద్రత ఆరోగ్య క్యాంపు లేక అంబులెన్స్ లేక జనాలు చచ్చిపోవడం ఇది భిక్కనూరు పట్టినటువంటి పెద్ద శని లాగా ప్రజలు భావిస్తున్నారు ఇకనైనా అధికారులు సహకరించాలని, ఇకనైనా ప్రజలు ఐక్యతతో పార్టీలకు అతీతంగా ఎలాంటి గొడవలు లేకుండా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకునే ఉద్దేశంతో ఫ్యాక్టరీ పనులను మూసివేయాలని పలువురు కోరుతున్నారు

# ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోండి

### ప్రజావాణిలో 35 ఫిర్యాదుల స్వీకరణ

### నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య

**నిజామాబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల నుంచి మొత్తం 35 అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదిదారుల సమస్యలను స్వయంగా విని, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సి.ఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకునేలా పోలీస్ శాఖ కృషి చేస్తోందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత




చేరువవుతూ శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలపై నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)

సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఫస్ట్, సెట్, షో లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు.

అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డిఓ వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇరు వర్గాల పోరు రచ్చకెక్కినా..?

కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలని ఉన్న ఫ్యాక్టరీలను తరలించాలని బందుకు పిలుపు ను ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే అయితే ఈ మధ్యకాలంలో కొందరు చోటాబడా నాయకులు పార్టీలను అడ్డం పెట్టుకొని ఫ్యాక్టరీ యాజమాన్యాల కు తొత్తులుగా మారుతున్నారని ఉద్దేశంతో ఒకరిపై ఒకరు ఆ పార్టీ ఈ పార్టీ అంటూ ప్రెస్ మీట్ ఇవ్వడం ఒకరిపై ఒకరు తీవ్రంగా ఖండించుకోవడం పై పలు అనుమాన వివాదాస్పదమైన వ్యాఖ్యలు ప్రజలలో పలు అనుమానాలకు దారితీస్తుందని విశ్లేషకులు ప్రజలు నిర్గంత పోతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**ఆర్మూర్,జనవరి 12(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ పట్టణంలో పి వి ఆర్ హోటల్ లో మార్కెట్ కమిటీ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డి తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనలో మోహన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏ బి చిన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాజి నిజామాబాద్ గ్రంథలయ చైర్మన్ మరా చంద్ర మోహన్ అతిథులుగా రావడం జరిగింది. బి ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని దిశ నిర్ధేశం చేయడం జరిగింది. అలాగే 36 వార్డులకు గాను సుమారు 140 అప్లికేషన్లు రావడం జరిగింది దీనిలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సర్వే ఆధారంగా బలమైన అభ్యర్థులను క్యాండిడేట్లుగా ప్రకటించడం జరుగుతుంది. టికెట్ రాణి అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ వారికి వేరే పోస్టులలో ఇప్పియ్యడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్అయ్యప్ప శ్రీనివాస్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జీవన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ ప్రగతికి కృషి చేయాలి

**నిజాంబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజా జ్యోతి)**

భారతదేశంలో నిరాశ, నిస్పృహలు అలుముకున్న కాలంలో దేశానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద, శ్రమజీవుల జీవితాల్లో అక్షరాలతో అగ్గి పుట్టించి కలంతో కవాతు చేసిన ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్‌లు యువతకు నిజమైన మార్గదర్శకులని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అన్నారు. మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ ప్రగతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి, తెలంగాణ సాహితీ వనంలో పూసిన ఎర్రమందారం ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిలు మరియు జాతీయ యువజన దినోత్సవాలను పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్వామి వివేకానంద, అలిశెట్టి ప్రభాకర్‌ల చిత్రపటాలకు కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, కుల--మత--జాతి--లింగ భేదాలు లేకుండా అందరినీ ప్రేమించాలని బోధించిన మహనీయుడు స్వామి వివేకానంద అని, "లేచిరండి, మేల్కొనండి, లక్ష్యం చేరే వరకు ఆగకండి" వంటి సూక్తులతో భారత యువతకు ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నూరిపోసిన ఆదర్శ పురుషుడిగా నిలిచారని అన్నారు. అలాగే సామాన్యుల కష్టాలే కవితా వస్తువులుగా, కష్టజీవుల కన్నీళ్లే కలానికి ఇంకుగా మార్చి, అన్యాయాలను ఎదిరిస్తూ రాజకీయ వ్యంగ్యంలో రాటుదేలిన కలం వీరుడు అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. యువత మహనీయుల జీవితాలు, రచనలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశ పురోగతిలో యువశక్తియే కీలకమని పేర్కొన్నారు. సామాజిక అవగాహనతో పాటు నిరంతరం విజ్ఞానం, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని యువతకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో పారిశుద్ధ్య నిర్లక్ష్యం







**రాజంపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామం పేరుకే అభివృద్ధి చెందిన గ్రామంగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి మాత్రం దారుణంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అయినా గ్రామం పరిశుభ్రంగా మారుతుందనే ఆశతో ప్రజలు ఎదురుచూసినా, ఆ ఆశ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల పాలనలో పారిశుద్ధ్యంపై తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బోరు సమీపంలోని నీలకుండీలో నీరు మురికిగా మారగా, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇరువైపులా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఈ మురుగు కాలువను దాటేందుకు విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అంటువ్యాధులు ప్రబలుతాయేమోనన్న ఆందోళన ప్రజలను కలవరపెడుతోంది. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయి. ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకుపోయి ఉండటం పాలకవర్గం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోనే మురికినీరు నిల్వ ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. గతంలో గ్రామ కార్యదర్శిని ప్రశ్నించినప్పుడు “పాలకవర్గం లేదు, ఎన్నికల తర్వాత అన్నీ సరిచేస్తాం” అని చెప్పినప్పటికీ, నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత కూడా ఎలాంటి మార్పు కనిపించకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. అదేవిధంగా గ్రామంలో వీధి కుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతూ ప్రజలను, ముఖ్యంగా చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కల నియంత్రణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అయినా గ్రామాన్ని శుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని, పారిశుద్ధ్య పనులు తక్షణమే చేపట్టాలని సిద్ధాపూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన



**రాజంపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో సోమవారం హౌసింగ్ బెనిఫిషియరీల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ రాక్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి, ఇంజనీర్ రాజశేఖర్ పాల్గొని, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ప్రాజెక్టర్, వాయిస్ సిస్టమ్ ద్వారా సవివరంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ, హౌసింగ్ డిప్యూటీ ఈఈ సుష్మ, ఏఈ మహేష్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇళ్ల నిర్మాణంలో అనుసరించాల్సిన నాణ్యత ప్రమాణాలు, దశలవారీగా చేపట్టాల్సిన పనులు, ప్రభుత్వ నిబంధనలు, లబ్ధిదారులకు కల్పించే సౌకర్యాలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు తమ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు తెలియజేసి, సమన్వయంతో పనులు చేపట్టాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇళ్ల నిర్మాణంలో సందేహాలు నివృత్తి అయ్యాయని లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు.



## ఆరెపల్లిలో సంక్రాంతి శుభ్రత పనులకు ప్రాధాన్యం

**రాజంపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పట్లే రోజా కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య పనులు వేగంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొడ్లే అన్వేష్‌తో పాటు వార్డ్ మెంబర్లు లంబాడి వినోద్, చెవుల సంజీవులు, గోరింకాడి కుమార్, గుల్ల హరీష్, గ్రామ పెద్దలు బికాజ్‌గిరి దిలీప్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ శుభ్రత పనులు నిర్వహించారు. పండుగ సమయంలో గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ రోజా కృష్ణారావు తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో గ్రామంలో శుభ్రమైన వాతావరణం నెలకొంది.



## ప్రజావాణి లో 90 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుర్లా గ్రామంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 12**

డోంగ్లి మండలంలోని కుర్లా గ్రామంలో అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగనవాడి కార్యకర్త రేణుక మేడం నిర్వహించగా, గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేణుక మేడం మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసానికి ఇది తొలి అడుగు అని, అక్షరాభ్యాసంతో పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. బాల్యదశ నుంచే మంచి విలువలు, చదువుపై దృష్టి పెడితే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో చిన్నారులకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేయడంతో పాటు పండుగ వాతావరణంలో అక్షరాభ్యాసం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అంగనవాడి రేణుక మేడాన్ని అభినందించారు.

## గ్రామంలో దశల వారీగా రోడ్డు మరమ్మత్తులు

**కామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ మురుగునీరు కాలువ పూటీక చేయిస్తున్న సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఆధ్వర్యంలో దశలవారికి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు గ్రామంలో వివిధ వార్డుల్లో పారిశుద్ధ్యత పనులు వేగం పెంచినారు సంక్రాంతి పండగ వస్తున్న సందర్భంగా గ్రామంలో పారిశుభ్రతపై దుస్థి ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ వెంటనే స్పందించి మరమత్తు పనులను ప్రారంభించారు గ్రామంలో పాత పెద్దమ్మ దేవస్థానం కు వెళ్లే దారి పెద్ద గుంతలను మొరం వేసి పూడ్చడంతో ఈ పనులను పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సమర్థవంతంగా పూర్తి చేశారు గ్రామంలో రోడ్డు సమస్యల పరిష్కారానికి ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, కార్యదర్శి అశోక్ కుమార్, 3వ సభ్యులు బల్లకిషోర్,కి పలక వర్గానికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు ముఖ్యంగా పండుగలు శుభకార్యాల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామ పాలకవర్గం నికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# జిల్లాలోని పోలీసు అధికారులందరితో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**- పెండింగ్ లో ఉన్న కేసుల గురించి డిఅబశ్రీశ్రీఎస్పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది**
**- నేటి నుండి నుండి జిల్లావ్యాప్తంగా "అరైవ్ అలైమ కార్యక్రమం - రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి.**
**-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష జరిపిన ఎస్పీ ముఖ్యంగా తీవ్రమైన గ్రావి కేసుల్లో ఎస్.ఓ.పి ని ఖచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల చేధనకు ప్రత్యేక 'ప్లాన్ ఆఫ్ యాక్షన్ణ రూపొందించాలని, ప్రతి కేసులో విచారణను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు.

2025 సంవత్సరంలో జరిగిన ఆస్తి సంబంధిత నేరాలలో 45 శాతం చేదించగా, అదే విధంగా 40 శాతం ఆస్తి రికవరీ చేసి బాధిత కుటుంబ సభ్యులకు చేరవేయడం జరిగిందని, ఇది ప్రశంసనీయమైన విషయమని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా రేపటి నుండి ప్రారంభమయ్యే "అరైవ్ అలైమ కార్యక్రమాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా, రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పక్షుల ప్రాణాలకు, మనుషులకు ముప్పు కలిగించే 'చైనా మాంజా' వినియోగం ఎక్కడా లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పండుగ ముసుగులో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఏమాత్రం అలసత్వం వహించకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్.హెచ్.ఓలు, విలేజ్ పోలీస్ అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి చిన్న ఘటనలకైనా తక్షణమే స్పందించాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది 'పాపిలోన్ డివైస్ణల ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలన్నారు. మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూనే, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని, డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

"ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం - పారదర్శక సేవలే పోలీసుల లక్ష్యం"

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ 10,000 అందజేత

## - ఎన్ ఆర్ ఐ బాలరాజు గౌడ్.

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమవారంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రోగ్రామ్కి సోమార్పేట గ్రామ ఎన్ఆర్ఐ అల్టిష గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ దుబాయ్ ఇంచార్జ్ బాలరాజు గౌడ్ 10,000 వేల రూపాయలు తన ఆత్మీయ మిత్రుడు కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల్ అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. వారికి నౌసిలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**సదాశివనగర్ జనవరి 12 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వివేకనంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి, గాంధారి మండల అధ్యక్షులు ఈకోళ్ల మధుసుదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, మండల మాజీ ప్రధాన కార్యదర్శిలు మార రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పుల గంగరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఏనుగు జైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిమ్మల బోయిన గంగాధర్, బీజేపీ నాయకులు వివిధ పదాధికారులు మరియు లింగంపల్లి గ్రామ భూతు అధ్యక్షులు వినయ్, యువ మోర్చా ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజల కోసం ప్రజల మాటగా ప్రజాదరణ పొందుతున్న ప్రజా జ్యోతి

## క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్.

**పెద్ద కోడప్ గల్, జనవరి 12 (ప్రజా జ్యోతి)**



పెద్ద కోడప్ గల్ మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక అవగాహన కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా జ్యోతి సంస్థ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ బిక్షపతి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తహసీల్దార్ బిక్షపతి గారు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పథకాలు, ముఖ్యమైన జాతీయ పండుగలు, చారిత్రక దినాలు, సామాజిక సందేశాలను క్యాలెండర్ రూపంలో అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా జ్యోతి సంస్థ చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అలాగే, సమాజంలో ప్రజాసేవ భావనను పెంపొందించేందుకు ఇలాంటి క్యాలెండర్లు దోహదపడతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సమాచారం చేరవేయడంలో ఇవి ఎంతో ఉపయోగకరమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజా జ్యోతి సంస్థ ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ప్రతినిధులు కన్నయ్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలకే ప్రధాన్యతనిస్తూ, నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతున్న ప్రజా జ్యోతి వార్తాపత్రిక ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతుంది గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ వరకు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటూ విశ్వసనీయ వార్తాపత్రికగా గుర్తింపు తెచ్చుకుంటుంది, ముఖ్యంగా స్థానిక వార్తలకు పెద్దపీట వేయడం చిన్న గ్రామంలో జరుగుతున్న సంఘటనలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రజలు ఈ పత్రికను తమ సొంత పత్రికగా భావిస్తున్నారు, అధికారుల పనితీరుపై విమర్శనాత్మక కథనాలు రాయడమే కాకుండా మంచి పనులను ప్రశంసించే ధోరణి ప్రజా జ్యోతి ప్రత్యేకంగా నిలబడుతుంది. సామాజిక బాధ్యతతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా సాగుతున్న ప్రజాజ్యోతి భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజల స్వరంగా నిలుస్తుందని ప్రజలకు నిత్యం అవసరమైన సమాచారం ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాలెండర్‌ను రూపొందించామని తెలిపారు. ప్రజల నుంచి మరియు పాఠకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు. చివరగా తహసీల్దార్ బిక్షపతి గారికి ప్రజా జ్యోతి సంస్థ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 12**



నిజాంసాగర్--పిట్లం రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన ధ్యానబోయిన నగేష్ (40) ప్రస్తుతం పిట్లం పట్టణంలో నివాసం ఉంటూ గ్రామ సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులు ముగించుకుని బైక్‌పై పిట్లం వైపు వెళ్తున్న క్రమంలో సైలాని బాబా దర్గా సమీపంలోని ఓ మూలమలుపు వద్ద ఒక్కసారిగా బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. బైక్ రోడ్డుపై పడిపోవడంతో నగేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నగేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్వామి వివేకానంద 150వ జయంతి వేడుకలు






**రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)**

విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్,మాతృశక్తి,దుర్గా వాహిని రామారెడ్డి ప్రఖండ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్వామి వివేకానంద స్ఫూర్తిని, ప్రతిబా పాటవాలను, మార్గ నిర్దేశతను, స్వామి వివేకానంద యొక్క జీవనశైలి గురించి, వివేకానంద చేసిన గొప్ప వ్యాఖ్యల గురించి, ప్రతి ఒక్కరూ వివేకానంద స్ఫూర్తిని కొనియాడాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 150వ జయంతిని పూలమాలలతో అలంకరించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి అమ్ముల శ్రీనివాస్, జిల్లా సత్సంగ్ ప్రముఖ బోల్గాని శ్రీనివాస్ ,జిల్లా బజరంగ్దళ్ సాహసంయోజక్ కడెం సాయి కుమార్, విశ్వహిందు పరిషత్ రామారెడ్డి ప్రకాండ అధ్యక్షులు పటేండ్ల రమేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాస్,కార్యదర్శి కోటూరు విజయ్ కుమార్, ప్రకండ కోశాధ్యక్షులు బత్తిని శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు ఆకుల సుధాకర్,బజరంగ్ దళ్ రామరెడ్డి గ్రామ సహసంయోజక్ కడెం నిఖిల్,మాతృ శక్తి ప్రకండ సంయోజక దండబోయిన శిల్ప,వ్యవస్థా ప్రముఖ బచ్చుబోయినస్వప్న, దుర్గా వాహిని ప్రఖండ సంయోజక బచ్చుబోయిన స్పందన,దీంట్లో భాగంగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, వడ్ల విశ్వకళ్యాణ్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తప్పుడు ఓటర్ లిస్ట్ కు నిరసనగా మున్సిపల్ ముట్టడికి బిజెపి యత్నం, అడ్డుకున్న పోలీసులు..





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఓటర్ లిస్టులలో తప్పుడు పేర్లు నమోదు చేశారని వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత పాలకవర్గం నేతలు తమకు అనుకూలమైన ఓటర్ల పేర్లు నమోదు చేశారని ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాల్సి ఉండగా ఇప్పటివరకు తొలగించలేదని బిజెపి నాయకులు ఆరోపించారు.

తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముట్టడికి యత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు నచ్చుజెప్పే ప్రయత్నం చేసిన బిజెపి నాయకులు వినలేదు. ఓటర్ లిస్టులో తప్పుడు పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. 49 వార్డులలో ఓటర్ లిస్టులలో తప్పుడు ఓటర్లను నమోదు చేశారని బిజెపి నాయకులు ఆరోపించారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీపుల్, పట్టణ బిజెపి అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, వెంకట్, కుంట లక్ష్మారెడ్డి, రజనీకాంత్, రాజు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక - సామాజిక - ఆరోగ్య సర్వే ప్రారంభం

**సదాశివనగర్ జనవరి 12 (ప్రజాజ్యోతి)**

ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులను సమగ్రంగా అర్థం చేసుకునే ఉద్దేశంతో ఆర్థిక, సామాజిక మరియు ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వ మరియు వివిధ సంక్షేమ సంస్థల పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడేలా అవసరమైన కార్యక్రమాలు రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడనుంది.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు -- ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా నిలుస్తూ, గ్రామ సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పలు అభివృద్ధి చర్యలు చేపట్టనున్నారు.అనంతరం సర్వే పోస్టర్ లను ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం గ్రామ ప్రజలు యువత ఆవిష్కరించారు. లింగంపల్లి గ్రామ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సర్వే నేటి నుంచి ప్రారంభించి ఫిబ్రవరి19వ తేదీ వరకు ఉంటుందని అన్నారు.గ్రామ ప్రజలందరూ ఈ సర్వేకు సహకరించి, అవసరమైన సమాచారం అందించి, తమ అభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నిజాంసాగర్ మండలంలో చేపల విడుదల



**నిజాం సాగర్ ప్రజా జ్యోతి జనవరి 12**

నిజాంసాగర్ మండల పరిధిలోని బంజేపల్లి, నర్సింగ్‌రావుపల్లి ఊర చెరువులో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.చేప పిల్లల పెంపకం ద్వారా చెరువు ఉత్పాదకత పెరుగుతుందని, రానున్న కాలంలో మత్స్యకారులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అలాగే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు పోషకాహార భద్రత కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘం సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని పలువురు నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గ్రామ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

### సర్పంచ్ రామగల్ల నాగరాజు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 12**

బీబీపేట మండలంలోనీ మల్కాపూర్ గ్రామంలో సోమవారం రోజున మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రీడా పోటీలను బీబీపేట మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, సర్పంచ్ రామగల్ల నాగరాజుతో కలిసి ప్రారంభించారు. రాబోయే సీఎం కప్ టోర్నమెంట్లో రాణించే విధంగా క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో గ్రామం లోని యువతి యువకులకు, బాల బాలికలకు వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ మరియు రంగోలి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలిచిన వారికి 14 వ తారీకు రోజున బహుమతులు అందజేయనున్నట్లు సర్పంచ్ నాగరాజు తెలిపారు. గ్రామానికి చెందిన దాత సిరిగాధ స్వామి క్రికెట్ కిట్లు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, సర్పంచ్ రామగల్ల నాగరాజు, ఎంపీ ఓ అబ్బ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులు గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల వికాస్ మినరల్ వాటర్ ప్లాంట్ అధ్యక్షుడికి సన్మానం

**సదాశివనగర్ జనవరి 12 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో బాల వికాస్ మినరల్ వాటర్ ప్లాంట్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బైజం రాజేందర్‌రావును గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో బాల వికాస్ మినరల్ వాటర్ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో అధ్యక్షుడు బైజం రాజేందర్‌రావు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ గ్రామానికి మరింత మేలు చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచి యం. శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గైని రాజయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రరావు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గాంధారి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ బండి రాజులు మాట్లాడారు. స్వామి వివేకానంద హైందవ మత సంరక్షకుడిగా, యువతకు స్పూర్తి ప్రదాతగా, గొప్ప తత్వవేత్తగా, ఆధ్యాత్మిక వేత్తగా భారతదేశానికి చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. 1863 జనవరి 12న మకర సంక్రాంతి రోజున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో భువనేశ్వరీ దేవి, విశ్వనాథ్ దత్తు దంపతులకు జన్మించిన స్వామి వివేకానంద బాల్యంలో నరేంద్ర దత్తగా ప్రసిద్ధి చెందినారని తెలిపారు. సర్ చంద్ర విద్యాసాగర్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి, అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడిగా మారారని వివరించారు. దేశమంతా పర్యటిస్తూ యువతను చైతన్యపరుస్తూ రామకృష్ణ మఠాలను స్థాపించి ప్రజల్లో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించారని చెప్పారు. 1893 సెప్టెంబర్ 11న అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత సభలో అతి పిన్న వయసులోనే భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడిగా స్వామి వివేకానంద నిలిచారని గుర్తు చేశారు. దేశ అభివృద్ధికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని, భారతజాతి పటిష్ట నిర్మాణంలో యువత ముందు వరుసలో ఉండాలంటూ ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ ప్రాసంగికమని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల ఉపాధ్యక్షులు చీమలవార్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నస్కంటి రవి, జనరల్ సెక్రెటరీ తాటిపాముల శివకుమార్, జాయింట్ సెక్రెటరీ వంజరి రాకేష్, యూత్ అధ్యక్షుడు సిందే నితిన్ పాటిల్, ప్రధాన కార్యదర్శి పనుకంటి నవీన్, పట్టణ అధ్యక్షుడు తూర్పు సందీప్, ప్రధాన కార్యదర్శి మోతీలాల్ ఆరె కటిక, జాయింట్ సెక్రెటరీ తూర్పు రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి ఆకుల రాకేష్, తాజా మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, పత్తి శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎల్లూ రామస్వామి, కోశాధికారి దర్బాస్తు రవి, ఉపాధ్యాయులు ఆకుల చంద్రశేఖర్, గడ శంకర్, గంధ్యటం సాయిలు, తాడ్వాయి శ్రీనివాస్, వార్డు మెంబర్ గంగి రవి, ఆకుల కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

## - రక్తదానంలో కృషి చేస్తున్న సంస్థలకు జాతీయ పురస్కారాలను అందజేత

## - 147 యూనిట్ల రక్తసేకరణ

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**

రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాకామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది.

వివేకానంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది. రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో రక్తదానం





చేసిన రక్తదాతలకు బ్యాగులను అందజేసి తల సేమియా సికిల్స్ సొసైటీ,కెబిఎస్ బ్లడ్ బ్యాంక్,సిటీ న్యూరో,స్పర్శ, మాతృశ్రీ,మోక్ష, వేద గ్యాస్ట్రో వైద్యశాలలు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఫౌండేషన్ సహకారంతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని 78 మందికి అవార్డులను అందజేసి అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని రక్త కొరతతో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే ఈ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఉస్మానియా వైద్యులు

**ఎల్లారెడ్డి, జనవరి- 12 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిని ఉస్మానియా వైద్యుల బృందం సోమవారం సందర్శించారు. మూత్రకోశ వ్యాధుల నిపుణుల బృందం సభ్యులు సోమవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డుల పరిశీలించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న డయాలిసిస్ రోగులను పరిశీలించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రోగ్రామ్?లో మొత్తం 28 మంది డయాలిసిస్ రోగులను, రికార్డులను పరిశించింది. రోగులకు అందుతున్న వైద్యసేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రోగులకు ఇలాంటి ఆ సౌకర్యాలు కలగకుండా అన్ని వైద్య పరీక్షలు జరిగిన కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నెఫ్రాలజిస్ట్ చిరంజీవి, విజేత, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్, సాప్ క్లస్టర్ ఇన్?ఛార్జి అబ్దుల్ రెహ్మాన్, శ్రీహరి, ఏజీఎస్? ఇన్?ఛార్జి సందీప్, ఎల్లారెడ్డి సెంటర్ ఇన్?ఛార్జి మధు, ఆస్పత్రి సిబ్బంది, ఆరోగ్యశ్రీ బృందం పాల్గొన్నారు.



## దుర్గం గ్రామంలో వెలుగులోకి వచ్చిన మూడు పురాతన శివలింగాలు



**గాంధారి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని దుర్గం గ్రామ పరిధిలో అత్యంత పురాతన కాలానికి చెందిన మూడు శివలింగాలు ఇటీవల వెలుగులోకి రావడం భక్తుల్లో విశేష ఉత్కంఠను, ఆనందాన్ని కలిగిస్తోంది. గ్రామ శివారులోని ఒక ప్రదేశంలో ఈ శివలింగాలు బయటపడటంతో విషయం చుట్టుపక్కల గ్రామాలకు వేగంగా వ్యాపించింది. ఈ వార్త తెలుసుకున్న వెంటనే దుర్గం గ్రామంతో పాటు సమీప గ్రామాల ప్రజలు, శివభక్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుంటూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. శివలింగాల దర్శనం కోసం భక్తులు క్యూలు కడుతూ భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ శివలింగాలు ఎంతో ప్రాచీనకాలానికి చెందినవిగా భావిస్తున్నారు. గత తరాలుగా ఈ ప్రాంతంలో శైవ సంప్రదాయం ఉన్నట్లు పెద్దలు పేర్కొంటున్నారు. వెలుగులోకి వచ్చిన ఈ శివలింగాల చుట్టూ ఉన్న నిర్మాణ అవశేషాలు కూడా చారిత్రక విలువ కలిగినవిగా కనిపిస్తున్నాయని తెలిపారు.

## అమ్మ ఒడి కార్యక్రమం



**భిక్కనూరు జనవరి 12( ప్రజా జ్యోతి)**

భిక్కనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను,ఆశా కార్యకర్తలు తీసుకొచ్చి రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, రక్తపోటు పరీక్షలు చేసి, పౌష్టికాహారం విలువలను గర్భిణీ స్త్రీలు అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వన శ్రీ, సూపర్వైజర్ రాజమాని,ఎం.ఎల్.హెచ్.పి పూజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధారిలో 6,7 వార్డులకు తాగునీటి సౌకర్యం

**గాంధారి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సోమవారం 6వ వార్డు, 7వ వార్డుల్లో బోరు వేసి మోటార్ బిగించినట్లు స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక -- సంజీవ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగవుతుందని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టామని తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాయికుమార్‌తో పాటు పాలక వర్గం సభ్యులు పాల్గొని పనులను పరిశీలించారు. అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్**
**- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**




**కామారెడ్డి ప్రతినిధి జనవరి 12. (ప్రజాజ్యోతి)**
రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోతీ రామ్ నాయక్ జిల్లా అధ్యక్షులు దొడ్లేమోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి దశరథ్ వారు మాట్లాడుతూ రైతు భరోసా డిసెంబర్ నెలలోనే విడుదల కావాల్సింది ఉండే కానీ జనవరి పూర్తి వరకు కాలయాపన చేస్తా ఉన్నారు రైతులు అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకొని అనేకవస్త్రాలు పడతా ఉన్నారు కానీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్రాంతి రెండు రోజులు ముందే రైతు భరోసా విడుదల చేయాలని మనస్ఫూర్తిగా రైతులు కోరుతున్నారు లేనిచో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని రైతు సంఘం కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది ఈ కార్యక్రమంలో మధుసూదన్ గణేష్, నన్యా నాయక్, దేవి సింగ్ నరాన్ నాయక్, బాల వీరయ్య, పోశయ్య, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి మూడు రోజులు చేద్మల్ తండాలో శ్రీ లక్ష్మమ్మ దేవి జాతర, ఉత్సవాలు





**గాంధారి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని చేద్మల్ తాండ గ్రామంలో శ్రీ లక్ష్మమ్మ దేవి దేవాలయ 27వ సంవత్సర జాతర ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రతి ఏటా భక్తుల విశేష ఆదరణతో జరుగుతున్న ఈ జాతర ఈసారి కూడా ఆధ్యాత్మిక వాతావరణంలో జరగనుంది. జాతరలో భాగంగా 14వ తేదీన బ్రాహ్మణులచే ప్రత్యేక హెూమాలు నిర్వహించనుండగా, 15వ తేదీన అమ్మవారికి నైవేద్య కార్యక్రమంతో పాటు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టనున్నారు. అదేవిధంగా జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్ నుంచి చేద్మల్ వరకు బస్సు సౌకర్యం కూడ కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేద్మల్ తాండ వాసులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను జయప్రదం చేయాలని కోరారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, భక్తుల కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తూ ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డి, జనవరి- 12(ప్రజా జ్యోతి)**
స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు సోమవారం బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద చికాగో ప్రసంగంలోని అంశాలను ఆయన ప్రస్తావించారు. సోదరి నివేదిత సహా వేలాది మంది పాశ్చాత్యులను స్వామి వివేకానంద ప్రభావితులను చేశారని చెప్పారు. బాలగంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, శ్రీఅరబిందో సహా అనేక మంది స్వాతంత్ర్యవీరులకు స్వామి వివేకానంద స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. వివేకానంద సాహిత్యం చదివాక తనలో దేశభక్తి వెయ్యిరెట్లు పెరిగిందని మహాత్మాగాంధీ చెప్పారని గుర్తు చేశారు. స్వామి వివేకానంద జీవించి ఉంటే ఆయన పాదాల చెంత ఉండేవాడినని సుభాష్ చంద్రబోస్ అన్నారని చెప్పారు. స్వామి వివేకానంద చికాగో వెళ్లే ముందు 1893 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో వారం రోజుల పాటు పర్యటించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజేష్, రాష్ట్ర నాయకులు బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, పార్టీ నాయకులు సతీష్, ఎస్ఎన్ రెడ్డి,బాలరాజ్, మల్లయ్య,సుజాత,శ్రీను,శివ, దశరథ్, పండరి తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సిటీ నేషనల్స్‌కు తూంపల్లి క్రీడాకారుల ఎంపిక




**నిజామాబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజా జ్యోతి)**
పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించిన యూనివర్సిటీ హాకీ ఎంపిక పోటీల్లో సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు బాణావత్ నితిన్, దేశెట్టి రాహుల్ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ నేషనల్స్‌కు ఎంపికయ్యారని పీడీ నగేష్ తెలిపారు. ప్రస్తుతం వీరు వనపర్తి సాట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 13 నుంచి 17 వరకు తమిళనాడులో జరగనున్న యూనివర్సిటీ నేషనల్స్ హాకీ పోటీల్లో వారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ నుంచి నేషనల్ స్థాయికి ఎంపికైన నితిన్, రాహుల్‌లను తూంపల్లి గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్, ఉపసర్పంచ్ అయినాల శ్రీకాంత్, వీడీసీ సభ్యులు, వనపర్తి హాకీ కోచ్‌లు జావిద్, సాగర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, జనవరి-12(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి గుడిపల్లి గోవింద్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన అంత్యక్రియల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రాకతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై, మృతునికి నివాళులర్పించారు. అయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు: ఎస్ఐ రాజు హెచ్చరిక

**రాజంపేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**
నిషేధం ఉన్న చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని రాజంపేట ఎస్ఐ రాజు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, గాలిపటాలకు చైనా మాంజా (నైలాన్ దారంతో తయారైన మంజా) వినియోగించడం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పక్షులు, చిన్నారులకు చైనా మాంజా కారణంగా గాయాలు కావడం, ప్రాణనష్టం జరగడం వంటి ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసినా వారి పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని, ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ రాజు తెలిపారు.

## మాల్తుమ్మెద ఉద్యాన వనక్షేత్రంలో అగ్ని ప్రమాదం



**నాగిరెడ్డిపేట్, జనవరి12(ప్రజాజ్యోతి):**
మాల్తుమ్మెద ఉద్యాన వనక్షేత్రంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఉద్యానవనక్షేత్రంలోని పెద్దఎత్తున పొగలు వ్యాపించడంతో ఉధ్యాన వనంలోని పూతలో ఉన్న మామిడి చెట్లు, జామ చెట్లు దగ్ధమయ్యాయి. వెంటనే క్షేత్ర సిబ్బంది ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దింతో అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది క్షేత్రం అధికారులెవరూ లేకపోవడంతో దినసరి కూలీ సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## 12 వ వార్షికోత్సవాలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

మెండోరా: జనవరి/12 (ప్రజాజ్యోతి) మెండోరా మండల కేంద్రంలో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 22,23,24 నాడు జరగబోయే 12వ వార్షికోత్సవ ఉత్సవాలకు మాజీ మంత్రి బాల్కొండ మీాా వేముల ప్రశాంత్ రెడ్డిని వేల్పూర్ మండల కేంద్రంలో గల ఆయన సొంత నివాసంలో ఆలయ కమిటి సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను సోమవారం రోజున అందించి తప్పకుండ ఉత్సవాలకు రావాలని ప్రశాంత్ రెడ్డిని కోరినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీ=ూ పార్టీ నాయకుడు మిట్టపల్లి మోహన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చీమన్ పల్లిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**నిజామాబాద్ రూరల్: జనవరి,12 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని సీమన్ పల్లి గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య ఉపసర్పంచ్ ఏనుగు రాజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు అన్ని పార్టీల గ్రామ శాఖ అధ్యక్షులు కుల పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..

స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక, సామాజిక పునరుజ్జీవనానికి దిశానిర్దేశం చేసిన మహానుభావుడు. 1863 జనవరి 12న కోల్‌కతాలో జన్మించిన ఆయన, రామకృష్ణ పరమహంస శిష్యుడిగా వేదాంత తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మతసభలో చేసిన ప్రసంగంతో భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పారు.యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన



స్వామి వివేకానంద, స్వావలంబన, శీలం, సేవాభావం ద్వారా సమాజ నిర్మాణం సాధ్యమని బోధించారు. “లేచిరండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి” అనే ఆయన సందేశం నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తోంది. దేశభక్తి, మానవసేవ, ఆత్మవిశ్వాసాన్ని బలపరిచిన ఆయన ఆలోచనలు భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా కొనసాగుతున్నాయని వారన్నారు.

# గాంధీనగర్‌లో వీధి దీపాల ఏర్పాటు.



## నూతన పాలనలో వేగవంతమైన అభివృద్ధి.

**బోధన్ జనవరి 12(ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో నూతన పాలనలో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా కొత్తగా వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామంలో గతంలో వీధి వెలుతురు సరిపడా లేకపోవడంతో రాత్రి వేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు, దేవాలయ పరిసరాలు, బస్టాప్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చీకటి సమస్య ఉండేది. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ శ్రీ బైరా సురేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని అత్యాధునిక వీధి దీపాల ఏర్పాటు పనులు చేపట్టింది. పాత విద్యుత్ స్థంభాలకు మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట్ల కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థను అమర్చారు. ఈ పనులను గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు. వీధి దీపాల ఏర్పాటు వల్ల గ్రామంలో రాత్రి వేళ పూర్తి వెలుతురు అందుబాటులోకి వచ్చిందని, రహదారి ప్రమాదాలు తగ్గే అవకాశం ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు.



మహిళలు, వృద్ధులు, పిల్లలు భద్రంగా సంచరించగలుగుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి నూతన రూపు లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ బైరా సురేష్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో గాంధీనగర్ గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామస్తులు గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన వైద్యాధికారులు



**ఇందల్వాయి, ప్రజా జ్యోతి న్యూస్. జనవరి. 12**

ఇందల్వాయి మండలంలోని గౌరారం ఉపకేంద్రము జీ.కే తండాలో జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా హ్యాండిల్ ఎక్రే కార్యక్రమం,ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.శంకర్ మాట్లాడుతూ చలికాలంలో తీవ్రమైన దగ్గు జలుబు జ్వరంతో బాధపడుతున్న వారు జ్వరము ఉన్నట్లయితే వారందరినీ జీ.కే తండాలో గల గ్రామపంచాయతీలో హ్యాండిల్ ఎక్రే ద్వారా ఎక్రే తీసి వారికి క్షేమంగా నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. ధూమపానం,మద్యం సేవించడం రెండూ ఆరోగ్యానికి క్యాన్సర్, గుండెపోటు, స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధులు,ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయన్నారు.వీటిని మానేయడం లేదా తగ్గించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లౌడియ అనురాధ మహిపాల్,ఉపసర్పంచ్ దెగావత్ రజిత సుధర్,ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్,ఎం హెల్ హెచ్ కీర్తన,ఆరోగ్య కార్యకర్త లక్ష్మి,ఆశా కార్యకర్తలు రజిత,లక్ష్మి,డి.పి.సి. బి. లక్ష్మణ్, రేడియో గ్రాఫర్ ప్రియాంక,ఎస్.టి. ఎస్.పద్మ, కౌన్సిలర్ శివ, ల్యాబ్ టెక్నీషియన్ సాయికిరణ్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఇందల్వాయి,జనవరి 12,( ప్రజా జ్యోతి న్యూస్):

మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో సర్పంచ్ కన్నే రాజేందర్ అధ్యక్షతన స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి యువత నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇప్పలపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మక్క చేనుకు డ్రోన్‌తో మందు పిచికారి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం మొక్కజొన్న చేనుకు ఆధునిక సాంకేతికతతో డ్రోన్ ద్వారా మందు పిచికారి చేశారు. నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన డ్రోన్ యజమాని మాట్లాడుతూ, డ్రోన్ సహాయంతో ఒక్క ఎకరానికి కేవలం ఐదు నిమిషాల్లోనే పిచికారి పూర్తి చేయవచ్చని తెలిపారు. ఇందుకు ఒక్క ఎకరానికి రూ.500 మాత్రమే తీసుకుంటామని అన్నారు.

సాంప్రదాయంగా స్ప్రే పంపుతో మందు పిచికారి చేయాలంటే గంట సమయం పట్టేదని, ఇప్పుడు డ్రోన్ టెక్నాలజీ వల్ల తక్కువ సమయంలో, తక్కువ శ్రమతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఈ విధానం వల్ల మందు సమానంగా పడటంతో పాటు రైతుల ఆరోగ్యానికి ముప్పు తగ్గుతుందని రైతులు అభిప్రాయపడ్డారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు విస్తృతంగా వినియోగంలోకి రావడం రైతులకు వరంగా మారుతున్నదని పేర్కొన్నారు.

## మెండోరాలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**మెండోరా: జనవరి/12 ( ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ మెండోరా మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ గ్రామంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు వెళ్ళాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ మరియు గ్రామ అభివృద్ధి సభ్యులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ బర్సాత్ అమేర్‌కు జిల్లా బహిష్కరణ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజా జ్యోతి)**




నిజామాబాద్ నగరంలో రౌడీషీటర్‌గా చలామణి అవుతున్న బర్సాత్ అమేర్ అలీ ఖాన్‌పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ మేరకు చర్యలు చేపట్టామని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఆటోనగర్, నిజామాబాద్‌కు చెందిన అమేర్ అలీ ఖాన్ (27) గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా నేరాలకు పాల్పడుతూ జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇతను వివిధ రకాల నేరాలలో మొత్తం 22 కేసుల్లో ఇన్వాల్వ్ అయ్యి ఉండగా, గతంలో ఒకసారి పీడీ యాక్ట్ కూడా ప్రయోగించబడింది. పలుమార్లు జైలుకు వెళ్లినప్పటికీ అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో, అతని వల్ల జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలగనున్నదని పోలీసులు నిర్ధారించారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పోలీస్ కమిషనర్‌కు ఉన్న అధికారాల మేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ ఆక్ట్--1348 ఫైల్ సెక్షన్ 26(1)(ఎ) ప్రకారం అమేర్ అలీ ఖాన్‌ను ఒక సంవత్సరం పాటు నిజామాబాద్ జిల్లా నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.